రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు
8125972476

క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక




## పగలు వేడి.. రాత్రి చలి!

వాతావరణంలో విభిన్న మార్పులు

రోగాలబారిన పడుతున్న జనం

2


EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక 218 | సోమవారం 21 ఏప్రిల్ 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




# హైదరాబాద్ కు ఎకో టౌన్

## జపనీస్ కంపెనీలతో సీఎం రేవంత్ రెడ్డి ఒప్పందం

### వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణ పున రుద్ధరణ వంటి రంగాల్లో సహకారం

### హైదరాబాద్, కిటాక్యుషు నగరాల మధ్య బలమైన బంధం

**హైదరాబాద్, ఏప్రిల్20 (క్విక్ టుడే న్యూస్):**

హైదరాబాద్ నగరంలో ఎకో టౌన్ ఏర్పాటు, అలాగే సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణ పున రుద్ధరణ వంటి రంగాల్లో సహకారం కోసం ప్రముఖ జపనీస్ ఎకో టౌన్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ) రూపంలో ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకుంది. ఈఎక్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్పీ, నిప్పన్ స్టీల్ ఇంజనీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమిటా హోల్డింగ్స్ వంటి కంపెనీలు వీటిల్లో ఉన్నాయి. సీఎం ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ రైజింగ్ బృందం ఆదివారం అక్కడి కిటాక్యుషు నగరాన్ని సందర్శించి ఈ మేరకు పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. హైదరాబాద్, కిటాక్యుషు నగరాల మధ్య బలమైన బంధానికి ఈ ఒప్పందాలు నిదర్శనమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. రెండు నగరాల మధ్య పరస్పర సహకారం కోసం మేయర్ కజుషియా టేకుచి ఆలోచన మేరకు 'సిస్టర్ సిటీ' ఒప్పందం చేసే అం శాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. సత్వర అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, పర్యావరణ పరిరక్షణ పట్ల తామే నిబద్ధతతో పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్లో ఎకో టౌన్ ఏర్పాటుకు కలిసి పనిచేయ నుండడంపై ఆనందం వ్యక్తం చేశారు. నగరాలు, సమాజాల మధ్య వారధి కోసం.. 'రెండు నగరాలు, సమాజాల మధ్య వారధి నిర్మించడానికి మనం చేతులు కలిపాం. ఇది భవిష్యత్తు తరాలకు ప్రయోజనకరం. స్వచ్ఛత, పచ్చదనం, సుస్థిరత, సర్క్యులర్ ఎకనామీ మన ఉమ్మడి లక్ష్యాలు. చిత్తశుద్ధితో చేసే ఆవిష్కరణలతో ఏం సాధించగలమో మీ పర్యావరణ హిత నగరం చూస్తే అర్థం అవుతోంది. హైదరాబాద్ నగరం లో సున్నా స్థాయి కర్బన ఉద్గారాల (నెట్ జీరో) తో ఫ్యూచర్ సిటీని ఇదే తరహాలో నిర్మించాలని కోరుకుంటున్నా..'అని సీఎం తెలిపారు.

గ్రీన్ ఇన్ఫ్రా ప్రాజెక్టులకు సహకారం అం దించాలని కోరారు. మెట్రో రైలు, ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుల్లో పెట్టుబడు లకు ఉన్న అవకాశాలను వివరించారు. విమాన సేవలు ప్రారంభించాలి. హైదరాబాద్–కిటాక్యుషు నగరాల మధ్య నేరుగా విమాన సేవలను ప్రారంభించాలని అక్కడి మేయర్ చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. జపనీస్ భాష పాఠశాలను హైదరాబాద్ లో స్థాపిం చాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నైపుణ్యం కలిగిన యువతను తమకు అందించాలని, అక్కడి మేయర్ కోరడం తో సీఎం ఈ మేరకు సూచన చేశారు. మా వద్ద నైపుణ్యం కలి గిన వారు ఉన్నారు. వారికి జపనీస్ భాష నేర్పిస్తే మీ అవస రాలు తీరుతాయి..'అని చెప్పారు.



# నేడు మోదీ, వాన్స్ భేటీ

### నేటి నుంచి వాన్స్ దంపతుల నాలుగు రోజుల భారత పర్యటన

### కీలక అంశాలపై చర్చించనున్న ప్రధాని మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్

**న్యూఢిల్లీ . ఏప్రిల్20:**

ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం రాత్రి యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్తో వాణిజ్యం. టారిఫ్, ప్రాం తీయ భద్రత సహా కీలక అంశాలపైన, మొత్తంగా ద్వైపాక్షిక సంబంధాల విస్తరణకు మార్గాలపైన చర్చలు జరపను న్నారు. ఆ తరువాత వాన్స్, భారత సంతతి యుఎస్ రెండవ మహిళ ఉష కోసం ప్రధాని మోడీ విందు నిర్వహించను న్నారు. వాన్స్, ఉష, వారి ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మీరాబెల్ నాలుగు రోజుల భారత పర్యటనపై

మిగతా 2లో



# ఈ ఏడాదిలోనే ఉప ఎన్నికలు

### పార్టీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలి

### సీఎం రేవంత్ మాటలన్నీ బోగస్

### కేసీఆర్ గెలుపు అవసరం : కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్20 (క్విక్ టుడే న్యూస్):**

రా ష్టంలో ఈ ఏడాదిలోనే ఉప ఎన్నికలు వస్తాయని, అందరూ సిద్ధంగా ఉం డాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు ఉ ప ఎన్నికలు ఖాయం అని పేర్కొన్నా రు. త్వరలో జరిగే రాజేంద్రనగర్ ఉ ప ఎన్నికల్లో పటోళ్ల కార్తీక్ రెడ్డి గెలు స్తారని

మిగతా 2లో

# ఆర్టీసిలో 3,038 కొత్త కొలువులు

### భర్తీకి త్వరలో నోటిఫికేషన్లు

### భర్తీ కానున్న 2వేల డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూప రింటెండెంట్ పోస్టులు

### మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ఏప్రిల్20 (క్విక్ టుడే న్యూస్):**

త్వ రలోనే ఆర్టీసిలో 3,038 ఉద్యోగా లు భర్తీ చేయనున్నట్లు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ వెల్లడించారు. ఆర్టీసిలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రి య ప్రారంభిస్తుండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభు త్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నో టిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వర లోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. గతం లో ఆర్టిసి ఉద్యోగాలు భర్తీ చేయాలని భావించినప్పుడు ఎస్ సి వర్గీకరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఉ ద్యోగాల భర్తీకి నోటిఫి కేషన్ ఆల స్యం అయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు ఎస్సి వర్గీకరణ పూర్తి కావ డంతో ప్రజా పాలన ప్రభుత్వం భారీ గా ఉద్యోగ నియామకాలు చేపట్టిం దన్నారు. అందులో భాగంగా త్వర లోనే ఆర్టీసి ఉద్యోగాలకు నోటిఫి కేషన్ రానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి

మిగతా 2లో



# అనుమానాస్పదస్థితిలో కర్నాటక మాజీ డీజీపీ మృతి

**బెంగళూరు, ఏప్రిల్20:**

కర్నాటక పోలీసు అధికారి, మాజీ డిజిపి ఓమ్ ప్రకాశ్ ఆది వారం ఇక్కడ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆయన నివాసంలోనే విగతజీవిగా పడి ఉండటం, అంతకు ముందటి వరకూ 68 సంవత్సరాల ఆయన ఆరోగ్యంగానే ఉండటంతో ఆయన మరణం ఉత్కంఠతను రేకెత్తిం చింది. శరీరంపై గాయాలు ఉన్నాయి. –ఆయన

మిగతా 2లో

### ధాన్యం కొనుగోళ్లు

# వేగవంతం

### ఈ ఏడాది అదనంగా మరో 1,151 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### 8,329కు చేరిన కేంద్రాల సంఖ్య

### రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి

### 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యంగా ఏర్పాట్లు



**హైదరాబాద్, ఏప్రిల్20 (క్విక్ టుడే న్యూస్):**

ఈ ఏడాది రికా ర్డుస్థాయిలో వరి ధాన్యం దిగుబడి అత్యధికంగా 127 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ఉండడంతో కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి కేంద్రీక రించింది. గతేడాది 7,178 కేంద్రా లు పనిచేయగా,

మిగతా 2లో



# కశ్మీర్ లో ఆకస్మిక వరదలు

### రామ్‌బన్ బురదలో కూరుకుపోయిన వాహనాలు

### ముగ్గురు మృతి.. 100 మందికిపైగా రక్షించిన సహాయక సిబ్బంది

2

# నాగర్ కర్నూల్, గద్వాల జిల్లాల్లో వర్ష బీభత్సం

### ఈదురుగాలులతో కూడిన వాన

### విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు, చెట్లు

### నేల రాలిన మామిడి, వరి పంటకు నష్టం

### విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం

### ఆలంపూర్ మండలంలో వడగండ్ల వానతో పొగాకు రైతులకు నష్టం

### మల్దకల్ మండలంలో పిడుగుపాటుతో రెండు ఎద్దులు మృతి

**నాగర్‌కర్నూల్, గద్వాల, ఏప్రిల్20 (క్విక్ టుడే న్యూస్):**

నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల్లో ఆదివారం సా యంత్రం భారీ ఈదు రుగాలులతో కూడిన వర్షం పడింది. నాగర్కర్నూల్ జిల్లా, తాడూరు



మండ లం, పర్వతాయపల్లి, కుమ్మెర తదితర గ్రామాలలో వడగండ్ల వాన కురిసింది. భారీ ఈదురు గాలు లతో కూడిన వర్షం పడడంతో పెద్ద ఎత్తున చెట్లు నే లకూలాయి. రోడ్లు, కల్లాలపై ఆరబోసిన మొక్కజొన్న వర్షం ధాటికి కొట్టుకుపోయింది. తాడూర్,

మిగతా 2లో



# మావోయిస్టు బంకర్ ధ్వంసం

### మరో 12 స్థావరాలను గుర్తించిన భద్రతా బలగాలు

**చర్ల. ఏప్రిల్20 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ సరిహద్దులోని చత్తీసగఢ్ రాష్ట్రం, బీజాపుర్ జిల్లా, ముర్కరాజుగుట్టల అడవుల్లో మావోయి స్టులు ఏర్పాటు చేసిన బంకర్ను భద్రతా

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 21 ఏప్రిల్ 2025
quicktodaynews.com


తరువాయి పేజీ..



## ఈ ఏడాదిలోనే ఉప ఎన్నికలు

ధీ మా వ్యక్తం చేశారు. తెలం గాణ భవన్ లో సోమవారం రాజేంద్ర నగర్ బిఆర్ఎస్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీ క్ రెడ్డి అధ్యక్షతన అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్రెడ్డి, పలు పార్టీల నేత లు బిఆర్ఎస్లో చేరారు. వారందరికి కెటిఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో మాజీ మంత్రి సబితా ఇం ద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నేత పటోళ్ల కార్తీక్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గా కెటిఆర్ మాట్లాడు తూ.. రాబోయే ఎన్నికల్లో మనం గెల వడం మన కోసం కాదు అని, తెలం గాణ సమాజానికి మళ్లీ కెసిఆర్ను సి ఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తె లంగాణ సమాజంపై ఉంద వ్యాఖ్యా నించారు.

## ఆర్టీసిలో 3,038 కొత్త కొలువులు

రేవంత్రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీని ద్వారా ఆర్టీసిలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఆర్ టిసిలో 165కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించినట్లు వివరించారు. దీని వల్ల వారికి రూ.5,500 కోట్లు ఆదా అయ్యిందన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్ టిసి సన్నద్ధం అయిందని పేర్కొన్నారు. ఆర్టిసి భర్తీ చేయనున్న మొత్తం 3,038 ఉద్యోగాల్లో డ్రైవర్ పోస్టులు 2 వేలు, శ్రామిక్ 743, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) 84, డిప్యూటీ సూపరింటిండెంట్ (మెకానికల్) 114. డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ 25, అసిస్టెంట్ మెకా ఇంజనీర్ 18, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 23, సెక్షన్ ఆఫీసర్ (సివిల్) 11, అకౌంట్ ఆఫీసర్స్ 6, మెడికల్ ఆఫీసర్స్ జనరల్ 7, మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ 7 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నామన్నారు. ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని మంత్రి పొన్నం ప్రభా కర్ వివరించారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనున్నట్లు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసిలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవా దాలు తెలిపారు.

## మావోయిస్టు బంకర్ ధ్వంసం

<

బలగాలు గుర్తించాయి. ఆ వివరాలను పోలీసులు వెల్లడించారు. కోబ్రా 208 బెటాలియనకు చెందిన బలగాలు జీడిపల్లి బేస్ క్యాంపు నుంచి సమీప అడ వుల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ముర్కరాజుగు ట్టల ప్రాంతంలో కాంక్రీటుతో నిర్మించిన బంకర్ కనిపించింది. మందుపాతరలు ఉన్నాయేమోనన్న అనుమానంతో బాంబుడిస్పోజల్ స్క్వాడ్ (బిడిఎస్) బృందం దానిని నిశితంగా పరిశీలించింది. బంకర్లో ఉన్న 6 సోలార్ ప్లేట్లు, 6 జెర్కిన్లు, 2 సీలింగ్ ఫ్యాన్లు, మావోయిస్టుల యూనిఫాంలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. దానికి సమీపంలోనే దాక్కునేందుకు వీలుగా మావోయిస్టులు రేకులతో ఏర్పాటు చేసుకున్న మరో 12 స్థావరా లను కూడా భద్రతా బలగాలు గుర్తించాయి. అనంతరం వాటిని తనిఖీ చేసి నక్సలైట్లు ఈ స్థలాలను మళ్లీ ఉపయోగించుకోలేని విధంగా సైనికులు అన్ని ప్రదేశాలను ధ్వంసం చేశారు. ఈ ప్రాంతంలో హిడ్మాతో పాటు మావోయిస్టు అగ్రనేతలు కొందరు తాత్కాలికంగా స్థావరం ఏర్పాటు చేసుకునేవారని పోలీసులు పేర్కొన్నారు. కాగా జనవరి 2025లో సుక్మాలోని తుల్మర్లో నక్స లైట్ల బంకర్ను కనుగొన్నారు. బంకర్లో నక్సలైట్లు బాంబులు, కంట్రీ మేడ్ గన్లు తయారుచేసేవారు. నక్సలైట్ నాయకుడు హిడ్మా తన ప్రాంతంలోని దట్టమైన అడవిలో ఈ బంకర్ను నిర్మిం చాడు. దానిని ఇప్పుడు డిఆర్ జి సైనికులు కూల్చివేశారు. 10 అడుగుల లోతు 14 అడుగుల వెడల్పుతో బంకర్ను నిర్మించారు. పైన కలపను ఉంచి, ఎవరైనా పైకి వెళ్లినా పసిగట్టలేని విధంగా మట్టి, ఆకులతో కప్పి ఉంచారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

రైతుల సౌలభ్యం కోసం, అకాల వర్షాల నుంచి రైతులకు ఉపశమనం కలిగించేం దుకు ఈ ఏడాది 1,151 అదనంగా కేంద్రాలు ఏ ర్పాటుచేసి మొత్తం 8,329 ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. ఇప్పటికే దాదాపుగా అ న్నిజిల్లాల్లోఅవి క్రియాశీలకంగా పనిచేస్తున్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరి కోతలు రా వాల్సి ఉండడంతో అక్కడా తాత్కాలికంగా కొ న్నింటిని మాత్రమే ఏర్పాటుచేసింది. వాస్తవానికి 127.50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచ నాలు ఉండగా, వాటిలో 70.13లక్షల మెట్రిక్ ట న్నుల ధాన్యం కొనుగోలుకు పౌరసరఫరాల శాఖ స్పెషల్ కమిషన్ డి.ఎస్.చౌహాన్ ఏర్పాట్లు చేశారు. గ్రామీణప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు అంశం రైతులకు సెంటిమెంట్ అంశం కావడంతో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావా ల్సిన మౌలిక సదుపాయాలను కల్పించాలని కలెక్టర్లకు సూచించారు. తరచుగా సివిల్ సప్లై స్పెషల్ కమిషనర్ జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. 11 జిల్లాల్లో వంద శాతం కేంద్రాలు రాష్ట్రంలోని 32 జిల్లాల్లో పదకొండు జిల్లాల్లో నూ టికి నూరు శాతం కొనుగోలు కేంద్రాలు పనిచే స్తుండడం గమనార్హం. అవి ఆదిలాబాద్, కామా రెడ్డి, ఖ మ్మం, మహబూబాబాద్, మేడ్చెల్ మల్కా జిగిరి, నల్లగొండ, నిజామాబాద్, సంగారెడ్డి, సిద్ధి పేట, సూర్యాపేట, వికారాబాద్ జిల్లాలు ఉన్నాయి. ఒక్క కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మా త్రమే 34 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించగా, వరి కోత లు ఆలస్యం కారణంగా ఇప్పటి వరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభం కాలే దు. మిగతా ఇరవై జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు చురుకుగా పనిచేస్తున్నాయి. రబీలో 57లక్షల ఎకరాల్లో వరి ప్రస్తుత రబీ సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా 57 లక్ష ల ఎకరాలలో రైతులు వరిపండించినట్లుగా అం చనా. సుమారు 127.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అవుతుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే దాదాపు 5.77 లక్షల మెట్రిక్ టన్నుల కొను గోలు చేశారు.

# నాగర్ కర్నూల్, గద్వాల జిల్లాల్లో వర్ష బీభత్సం

నాగర్ కర్నూల్ మండలాలతో పాటు తెలకపల్లి తది తర మండలాల్లో భారీగా వర్షం పడింది. జిల్లా కేంద్రంలో హోర్డింగ్లు కూలిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు తెగి పడడంతో ఆదివారం రాత్రి వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రేకుల షెడ్లు సపారాలు నేలమట్టమయ్యాయి. పెద్దసంఖ్యలో మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. కోత దశకు వచ్చిన మామిడికాయలు భారీ ఈదురుగాలి కారణంగా కాయలు నేలరాలాయి. నెల్లికొండ వ్యవసాయ మార్కెట్లో రైతులు పండించిన పంట కొనుగోలు కేంద్రాలలో ఒకేసారి వర్షం, తీవ్రమైన గాలి వీచడంతో ధాన్యం తడిసిపోయి టార్పాలిన్లు కొట్టుకుపోవడంతో రైతులు అసహనానికి గుర య్యారు. వారం రోజులు వర్షం పడకుంటే వడ్లు, మక్కలు అమ్ముకునే వారమని రైతులు పేర్కొన్నా రు. పెంట్లవెల్లి మండలంలో ఆదివారం సాయం త్రం వీచిన గాలి బీభత్సానికి పలు పంటలు దెబ్బతిన్నాయి. గోపాలపురం, సింగవరం, కోడూరు గ్రామాలలో చెరువు, బోర్ల కింద దాదాపు 1,500 ఎకరాలకు పైగా వరి పంట సాగు చేశారు. వారం, పది రోజుల్లో కోతకు సమాయత్తమవుతుండగా సాయంత్రం వీచిన గాలులకు వరి పంట నేలకొరి గింది. పలు గ్రామాల్లో ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలాయి. పక్వానికి రాకముందుకే రాలదంతో



మామిడి రైతులు ఆందోళన చెందుతు న్నారు. బిజినేపల్లి మండలంలోని పలు గ్రామాల లో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృ ష్టించింది. వరి, మొక్కజొన్న నేలకొరిగాయి. ధా న్యం కల్లాల్లో తడిసి ముద్దయింది. భారీ గాలివాన కు భారీ చెట్లు నెలకొరిగాయి. రేకుల ఇల్లు, పెంకుటిళ్లు పడిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరగడం తో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. భారీ గాలి వానకు సాయినిపల్లిలో చెవిటి శంకర్ ఇంటి పైక ప్పు లేచిపోవడంతో ఇంట్లోనే తల దాచుకునేం దుకు భయపడడంతో చుట్టుపక్కల వాళ్లు అతన్ని కాపాడారు. లట్టుపల్లి గ్రామంలో గత 15 రోజుల క్రితం ఆరబెట్టిన ధాన్యం తడిసి పాడైంది. జోగు లాంబ గద్వాల జిల్లా, అయిజ మండల పరిధిలో వెంకటాపురం, ఉప్పల, పర్దిపురం, తుపత్రాల, తది తర గ్రామాల్లో గాలివాన తీవ్ర బీభత్సం సృష్టించిం ది. వెంకటాపురంలో చెట్లు, విద్యుత్ వైర్లు నేల కు వాలడంతో విద్యుత్కు తీవ్ర అంతరాయం ఏర్పడిం ది. అలంపూర్ మండల కేంద్రంలోని లింగనవా యి, క్యాతూరు, కొనేరు, బుక్కాపురం, గొందిమల్ల, ర్యాలంపాడు, లంపాడు, సింగవరం, భీమవరం గ్రామాలలో ఆదివారం కురిసిన వడగండ్ల వానతో పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. మల్దకల్ మం డలం, చిప్పదొడ్డి గ్రామంలో పిడుగుపాటుతో రెం డు ఎద్దులు మృతి చెందాయి. మేద్కుందా రామన్ గౌడ్ అనే రైతు ఎద్దులు పొలం దగ్గర ఉండగా ఉరుము పడి మృతి చెందాయి. ఎద్దుల విలువ దాదాపు రూ.2 లక్షల వరకు ఉండనునట్లు రైతు తెలిపారు.

## అనుమానాస్పదస్థితిలో కర్నాటక మాజీ డీజీపీ మృతి

మరణం గురించి భార్య వెంటనే పోలీసులకు తెలిపారు. దీనితో పోలీసు బృందాలు జాగిలాలు, నిపుణులతో కలిసి హుటాహు టిన అక్కడికి చేరాయి. చనిపోయింది మాజీ డిజిపి కావడంతో ఇది సహజంగానే రాజకీయ, పోలీసు వర్గాలలో ఆందోళనకు దారితీసింది. కింది అంతస్తులో రక్తపు మడుగులో ఆయన శరీరం పడి ఉన్నట్లు గుర్తించారు. విలాసవంతమైన హెచ్ఎస్ఆర్ లే ఔట్లో ఆయన మూడంతస్తుల భవనం ఉంది. ఘటనపై ఆయన భార్యను, కూతురిని పోలీసులు ప్రశ్నించారు. తరువాత ఆయన భార్యను పోలీసులు అరెస్టు చేసి తీసుకువెళ్లినట్లు అధికారులు తెలిపారు. తన సన్నిహితులతోనే తనకు ప్రాణ గండం ఉందని, గతంలో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో అప్పటి ఫిర్యాదుపై పోలీసు బృందాలు తిరిగి దృష్టి పెట్టాయి. భౌతిక కాయాన్ని పోస్టు మార్టంకు తరలించారు. దర్యాప్తు సాగుతోంది. బీహార్ లోని చంపారంకు చెందిన ఓం ప్రకాశ్ జియాల జీలో ఎంఎ చేశారు. 2015 మార్చి 1వ తేదీన డిజిపిగా నియుక్తులయ్యారు. మిస్టరీగా మారిన మాజీ డిజిపి ఉదంతంపై పలువురు నేతలు వెంటనే స్పందించారు.

## పగలు వేడి.. రాత్రి చలి!

### వాతావరణంలో విభిన్న మార్పులు

### రోగాలబారిన పడుతున్న జనం

**హైదరాబాద్, ఏప్రిల్20 (క్విక్ టుడే న్యూస్):**



రాష్ట్రంలో ఇటీవల వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతోపాటు వర్షాలు కురుస్తుండటంతో వైవిధ్యమైన వాతావ రణ పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని రోజు లుగా పగలు వేడిగా, రాత్రి చల్లగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఉష్ణోగ్ర తల్లో తేమ శాతం పెరగడం, చల్లదనం రెండూ ఒకే రోజు కన్పించడంతో అనారోగ్య సమస్యలు వస్తు న్నాయి. ప్రస్తుత వాతావరణ మార్పులతో ప్రజల రోగాలతో ఇబ్బందిపడుతున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, అలర్జీ, తలనొప్పి, దాహం, నీరసం, అజీర్తి, ఎముకల నొప్పులు, శ్వాస కోస వంటి సమస్యలతో అనేక మంది ఆస్పత్రిలో చికిత్సలు తీసుకుంటున్నారు. వేడి వాతావరణంలో మాంసకృత్తులు తీసుకున్న వారిలో జీర్ణకోశ, ఆమ్లత్వం వంటి సమస్యలు వస్తున్నాయని నిపు ణులు తెలుపుతున్నారు. కొన్ని జాగ్రత్తలు తీసుకో వడం వల్ల రోగాలబారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. జాగ్రత్తలు పాటించాలి. శరీరంలో నీటి శాతాన్ని సమతుల్యంగా ఉంచేందుకు రోజుకు 3 నుంచి 4 లీటర్ల నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. బయటకు వెళ్లే సమ యాల్లో జాగ్రత్తలు పాటించాలని, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, ప్రకృతి ఉత్పత్తులను తీసుకో వాలని చెబుతున్నారు. పోషకాలు కలిగిన కూరగా యాలు, ఆకుకూరలు, సలాడ్స్ వంటి తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని, వాతావరణ అనుకూల దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. పగటి పూట వేడిగా ఉన్నపుడు ఎండ తగలకుండా టోపీ, కూలింగ్ గ్లాస్ వంటివి వాడాలని చెబుతున్నారు. వ్యాయామం, యోగా ద్వారా రాత్రి చల్లదనంలో జలుబు, గొంతు సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నందున ఎక్కువ సేపు బయట ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని పేర్కొంటున్నారు. జలుబు వస్తే రోజూ వేడినీటితో ఆవిరి పట్టుకోవాలని, తగ్గకపోతే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. దైనం దిన జీవితంలో వ్యాయామం, యోగా, సూర్య నమస్కారాలు చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి మెరు గుపడుతుందని, ఆయా నియమాలను పాటిస్తే వాతావరణంలో అనూహ్య మార్పుల నుంచి వచ్చే అనారోగ్య సమస్యలు దరిచేరకుండా చూసుకోవ చ్చని నిపుణులు సలహా ఇస్తున్నారు.

## కాలేజీ భవనం పైనుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

**సూర్యాపేట, ఏప్రిల్20 (క్విక్ టుడే న్యూస్):**

కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిరది. ఈ విషాదం సంఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. చిలుకూరు మండలం గేట్ ఇంజినీరింగ్ కాలేజ్ లో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కృష్ణవేణి అనే విధ్యార్థిని బీటెక్ చదువుతోంది. శనివారం తెలవారుజామున కాలేజ్ భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే, ఆత్మహత్య చేసుకునే ముందు..హాస్టల్ గదిలో తల్లితో కృష్ణవేణి ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజ్ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా? లేక కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## నేడు మోదీ, వాన్స్ భేటీ

సోమవారం ఉదయం 10 గంటలకు పాలమ్ విమానాశ్రయంలో దిగను న్నారు. యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా సుమారు అరవై దేశాలపై ప్రతీకార టారిఫ్ లు విధించి, అటుపిమ్మట కొంత విరామం ప్రకటించిన కొన్ని వా రాల తరువాత వాన్స్ మొదటిసారిగా భారత్కు వస్తున్నారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై సంతకాల కోసం న్యూఢిల్లీ, వాషింగ్టన్ ప్రస్తుతం సంప్రదింపులు నిర్వహిస్తున్నాయి. టారిఫ్, మార్కెట్ సదుపాయం సహా పలు సమస్యల పరిహా రణకు ఆ ఒప్పందం దోహదం చేయగలదని ఆశిస్తున్నారు. వాన్స్ కుటుంబం ఢిల్లీ చేరుకున్న తరువాత స్వామి నారా యణ్ అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించనున్నదని, వారు సాంప్రదాయక భారతీయ హస్తకళల ఉత్పత్తులు విక్రయించే ఒక షాపింగ్ కాంప్లెక్సును కూడా సందర్శించవచ్చునని అభిజ్ఞ వర్గాలు సూచించాయి. వాన్స్ దంపతులకు పాలమ్ విమానాశ్రయంలో సీనియర్ కేంద్ర మం త్రి ఒకరు స్వాగతం పలకనున్నారు. వాన్స్, ఆయన కు టుంబం ఢిల్లీతో పాటు జైపూర్, ఆగ్రా కూడా సందర్శిస్తారు. వాన్స్ వెంట పెంటగాన్, విదేశాంగ శాఖ సహా సీనియర్ అధికా రులు కనీసం ఐదుగురు రావచ్చునని ఆ వర్గాలు తెలియజే శాయి. సోమవారం రాత్రి 6.30 గంటలకు ప్రధాని మోడీ తన 7 లోక్ కల్యాణ్ మార్గ్ నివాసంలో వాన్స్కు, ఆయన కుటుంబానికి స్వాగతం పలుకుతారు. ఆ తరువాత అధికార పూర్వక చర్చలు జరుగుతాయి. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి తుది రూపం ఇవ్వడంపైన, రెం డు దేశాల మధ్య సంబంధాల పెంపుదలపైన సమావేశంలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రధాని మోడీ సారథ్యంలోని భారతీయ ప్రతినిధి బృందంలో విదే శాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఎ అజిత్ దోవల్, విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి, యుఎస్ లోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా ఉండవచ్చునని ఆ వర్గాలు తెలియజేశాయి. చర్చల అనంతరం వాన్స్కు, వారి వెంట ఉన్న అమెరికన్ అధికారుల కోసం మోడీ విం దుకు ఆతిథ్యం ఇస్తారు. వాన్స్, ఆయన కుటుంబం సోమ వారం రాత్రి జైపూర్కు బయలుదేరి వెళతారని ఆ వర్గాలు తెలిపాయి. వాన్స్ కుటుంబం 23న ఆగ్రా సందర్శిస్తుంది.

## కశ్మీర్ లో ఆకస్మిక వరదలు

### రామ్బన్ బురదలో కూరుకుపోయిన వాహనాలు

### ముగ్గురు మృతి.. 100 మందికిపైగా రక్షించిన సహాయక సిబ్బంది

**రామ్బన్/జమ్మూ, ఏప్రిల్20:**



జమ్మూ కాశ్మీర్ రామ్బన్ జిల్లాలోని వివిధ ప్రదేశాల్లో ఆదివారం తెల్లవారు జామున భారీ వర్షాల వల్ల ఆకస్మిక వరదలు సంభవించగా ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు, వంద మందికిపైగా ప్రజలను పోలీస్ సిబ్బంది రక్షించినట్లు అధికారులు వెల్లడించారు. వ్యూహాత్మక జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారి పొడు గునా నశ్రీ, బనిహాల్ మధ్య సుమారు డజను ప్రదేశాల్లో ఎడతెగని వర్షాలకు మట్టిచరియలు విరిగిపడినట్లు, ఫలి తంగా ట్రాఫిక్ను నిలిపివేసినట్లు వారు తెలియజేశారు. రామ్బన్ జిల్లా సేరి బగ్నా గ్రామంలో భారీ వర్షాలకు ముగ్గురు వ్యక్తులు మరణించారు. గ్రామంలో సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తాజా మృతులతో రెండు రోజుల్లో జమ్మూ ప్రాంతంలో వర్ష సంబంధిత ఘటనల్లో ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ధరమ్ కుండ్ గ్రామంలో ఆకస్మిక వరదల వల్ల దాదాపు 40 ఇళ్లు దెబ్బ తిన్నట్లు, పది ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు, తక్కినవి పాక్షికంగా దెబ్బ తిన్నట్లు అధికారులు తెలిపారు. కుండపోత వర్షంలో హుటాహుటిని అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బంది 100 మందికిపైగా గ్రామస్థులను రక్షిం చారని అధికారులు చెప్పారు. పరిస్థితిని మదింపు వేయడా నికి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారని వారు తెలిపారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

సోమవారం 21 ఏప్రిల్ 2025

quicktodaynews.com





# అమాయక యువతులతో వ్యభిచారం

### గుట్టురట్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 20(క్విక్ టుడే న్యూస్):**

సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతులకు మాయమాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతులను రక్షించారు. ముఠాలోని మహమ్మద్ అవియాస్, హుస్సేన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న లడ్డు, స్వప్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఢిల్లీలో కుప్పకూలిన భవనం

### నలుగురు మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:**

ఢిల్లీలోని ముస్తఫాబాద్ ఏరియాలో శనివారం తెల్లవారుజామున నాలుగు అంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. శిథిలాల కింద దాదాపు రెండు డజన్ల మంది చిక్కుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు కనీసం 14 మందిని రక్షించామన్నారు. శిథిలాల కింద మరింత మంది ఉండే అవకాశం ఉన్నట్లు– తెలిపారు. ఘటన స్థలంలో పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### కాలేజీ భవనం పైనుంచి

# దూకి విద్యార్థిని ఆత్మహత్య

**సూర్యాపేట, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):**

కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. చిలుకూరు మండలం గేట్ ఇంజినీరింగ్ కాలేజ్ లో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కృష్ణవేణి అనే విధ్యార్థిని బీటెక్ చదువుతోంది. శనివారం తెలవారుజామున కాలేజ్ భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే, ఆత్మహత్య చేసుకునే ముందు..హాస్టల్ గదిలో తల్లితో కృష్ణవేణి ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజ్ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా? లేక కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**తిరుపతి, ఏప్రిల్ 20(క్విక్ టుడే న్యూస్):**

తిరుపతి జిల్లాలోని బాలాయపల్లి మండలం జయంపు సమీపంలో ఆదివారం తెల్లవారుజామున గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గూడూరు వైపు వెళ్లే రైలుకు గెదెలు అడ్డురావడంతో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో కొన్ని గేదెలు మృతి చెందాయి. దీంతో గంటన్నరపాటు– గూడ్స్ రైలు అక్కడే నిలిచిపోయింది. రైల్వే సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంతో తిరిగి రైలు బయలుదేరింది

# ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

### 2నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి వెల్లడి

**అమరావతి, ఏప్రిల్ 20(క్విక్ టుడే న్యూస్):**

ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్డ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు లభించనున్నట్లు– వెల్లడిరచారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటు–లోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధప్రదేశ్ ప్రభుత్వం కట్టు–బడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు.

# సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

### మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి

### సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి

**హైదరాబాద్, ఏప్రిల్ 20(క్విక్ టుడే న్యూస్):**

సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం ఎన్నో ఆశలు పెట్టుకుని సినిమాల్లోకి వస్తున్నారని అన్నారు. సినిమా నచ్చకుంటే చూడొద్దన్నారు. ఎవరైతే మిమ్మల్ని గెలుకుతారో మీ మైండ్ వాష్ చేస్తారో అలాంటి వాళ్లు.. వాళ్ల దగ్గరకు వెళ్లి చెంచాగిరి చేసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. సినిమాను నాశనం చేద్దామనుకునే వాళ్లను అసలు క్షమించొద్దని మండిపడ్డారు. అందరి సినిమాలు ఆడాలని కోరుకున్నారు. విజయశాంతి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో కీలక పాత్ర పోషించారు.ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో రిలీజ్ అయ్యింది.

# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

### ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు

### ఎన్నికను బహిష్కరించిన వైసీపీ

### మేయర్ రేసులో పల్లాలా శ్రీనివాస్

### అభివృద్ధి కోసమే అవిశ్వాసం అన్న పల్లా శ్రీనివాస్





**విశాఖపట్నం, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):**

విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరుకావడంతో అవిశ్వాసం నెగ్గింది. ఆదివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల సమావేశం ప్రారంభమవగా.. హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. అయితే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు. ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలన్న కూటమి నేతల ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. 74 సభ్యుల కూటమి బలంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గారు. నాలుగేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. దీంతోశనివారం అవిశ్వాస తీర్మానంపై కోసం ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 74 మంది సభ్యుల మద్దతు అవసరం. ఆ దిశగా వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లను తమ వైపుకు లాక్కునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా వారికి భారీగా నజరానాలు కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు అంతా కూడా మలేషియాలోనే ఉన్నారు. అవిశ్వాసం వీగిపోయేలా చేసేందుకు వైసీపీ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రత్యేక సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో మేయర్‌పై పెట్టి అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి.. ఇప్పుడు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎవరు..? డిప్యూటీ– మేయర్ ఎవరు అనేదానిపై దృష్టిసారించింది.. మేయర్, డిప్యూటీ–మేయర్ పై టీడీపీ, జనసేన మధ్య చర్చలు సాగుతున్నాయి.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. 96వ వార్డు టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్ ఉంది.. ఇక, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు లభించే అవకాశం ఉడగా.. డిప్యూటీ– మేయర్ జియ్యానీ శ్రీధర్ పై ఇచ్చిన అవిశ్వాసంపై ఈనెల 26వ తేదీన ఓటింగ్ జరగబోతోంది.. మేయర్, డిప్యూటీ– మేయర్ పదవులు ఖాళీ అయిన తర్వాత ఎన్నికల సంఘానికి.. కొత్త మేయర్, డిప్యూటీ–మేయర్‌పేర్లను పంపించనుంది ప్రభుత్వం.. ఈ ప్రక్రియ పూర్తయ్యే సరికి గరిష్టంగా నెల రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు.. మరోవైపు.. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు... జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సీఎం చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చాం.. సంవత్సరకాలం ఉండగా విశ్వాసం ఎందుకు పెట్టారని కొందరు అన్నారు. విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు.. అవిశ్వాస తీర్మానం విజయానికి జిల్లా ప్రభుత్వ ప్రతినిధులు ఎంతో కృషి చేశారు. అందరం సమిష్టిగా జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

# 8గంటలపాటు మిథున్ రెడ్డి విచారణ

### లాయర్‌తో కలసి సిట్ విచారణకు హాజరు



**విజయవాడ, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):**

మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డిపై సిట్ అధికారుల విచారణ శనివారం ముగిసింది. ఆదివారం ఉదయం విజయవాడ సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ను దాదాపు 8 గంటల పాటు–సిట్ బృందం విచారించింది. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి సంతకాలు తీసుకుంది. వివిధ అంశాలపై ఆరా తీసిన అధికారులు కీలక సమాచారాన్ని రాబట్టినట్లు– తెలుస్తోంది. ఈ వ్యవహారంపై మరోసారి ఆయన్ను పిలిచే అవకాశముంది. మిథున్ రెడ్డి తన లాయర్‌తో కలసి వియాచరణకు హాజరయ్యారు. కోర్టు ఉత్తర్వుల మేరకు న్యాయవాది సమక్షంలో మిథున్‌రెడ్డిని విచారించారు. మద్యం పాలసీ రూపకల్పన, మిథున్‌రెడ్డి ప్రమేయం, డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై సుదీర్ఘంగా ప్రశ్నలు సంధించినట్లు– తెలుస్తోంది. రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎంతమేర కొనుగోళ్లు చేసిందని ప్రశ్నించినట్లు– సమాచారం. రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరులు చాణక్య రాజ్, అవినాష్‌రెడ్డిలతో మిథున్‌రెడ్డికి ఉన్న సంబంధాలు, ఆర్థిక లావాదేవీల గురించి సిట్ అధికారులు ప్రశ్నించారు. కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానాలు దాటవేసినట్లు– సమాచారం. అయితే రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటి వరకు తమ కుటు–ంబం ఎన్నో కేసులు పెట్టినా.. ఏ ఒక్కటీ నిరూపించలేక పోయిందని ఆయన విమర్శించారు. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో భాగమేనన్నారు. సిట్ విచారణ అనంతరం బయటకు వచ్చిన మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇప్పుడేమీ మాట్లాడలేనని చెప్పారు.

# చర్యలు అందరిపైననా.. నాపైనేనా..?

### మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు– చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు– తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు– స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ–a`వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ– అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ–సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

# ఏపీలో కొత్తగా 10 పోలీస్ స్టేషన్లు

### జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ : హోంమంత్రి సమీక్ష



**గుంటూరు, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):**

కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడిరచారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు– ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీర ప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 21 ఏప్రిల్ 2025 quicktodaynews.com


## సంపాదకీయం

### బెంగాల్‌లో మమతాబెనర్జీ
## రాజకీయ కుయుక్తులు!

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవలం రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోలకతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునేందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్టాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షిదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ–వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షిదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షిదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

# తమిళంలో వైద్య విద్యాకోర్సులు

### ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం వెల్లడి



**చెన్నై,ఏప్రిల్ 20:** త్వరలోనే తమిళ మాధ్యమంలో వైద్యవిద్యా కోర్సులుండే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం పేర్కొన్నారు. తమిళంలో వైద్యకోర్సులు బిజెపి లక్ష్యం అని ప్రధాని మోడీ కూడా ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సైదాపేట సదయప్పన్‌వీధిలో కొత్తగా నిర్మించిన ఓ ప్రైవేటు ఆస్పత్రిని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ..తమిళ మీడియం కామెంట్స్ చేశారు. ఎగ్మోర్‌లోని ప్రభుత్వ ప్రసూతి కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన సంతాన సాఫల్య కేంద్రానికి ప్రజాదరణ పెరుగుతోందని, మదురై, సేలం, కోవై ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటు– చేయనున్నట్లు– ఆయన తెలిపారు. తమిళ మీడియంలో ఎంబీబీఎస్ పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నదే సీఎం స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. మూడేళ్ళ క్రితమే వైద్యవిద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను తమిళంలో తర్జుమా చేసే పక్రియను తమిళనాడు –టె–స్ట్‌బుక్స్ సొసైటీ– పూర్తిచేసిందని తెలిపారు. ఈ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల్లో 7.5శాతం రిజర్వేషన్ కోటాలో చదువుకుని ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్‌లో చేరిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య విద్యార్థులు ఐదేళ్ళ పాటు– తమిళ మాధ్యమంలో చదవడంలో పలు సమస్యలున్నాయని, వాటిని సడలించడంపై ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నట్లు– మంత్రి వివరించారు. ముదల్వర్ మెడికల్ షాపుల్లో మందులకు కొరత ఏర్పడినట్లు– మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమ న్నారు. రాష్ట్రంలో మరో ఆరు వైద్యవిద్యా కళాశాలలను కొత్తగా ఏర్పాటు– చేసేందుకు అనుమతి కోరుతూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రంలోవున్న అన్ని వైద్యవిద్యా కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు పనిచేస్తున్నారని, రాయపురం స్టాన్లీ వైద్య కళాశాలలో మాత్రమే ప్రిన్సిపాల్ పోస్టు భర్తీ చేయలేదన్నారు. అయినప్పటికీ మెడికోల సంక్షేమార్థం తాత్కాలిక ప్రిన్సిపాల్‌ను నియమించినట్లు తెలిపారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ నిర్వహణలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ అయిన వైద్యులు, నర్సుల పోస్టుల భర్తీకి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖామంత్రి కేఎన్ నెహ్రూ చర్యలు చేపట్టారన్నారు.

# సైనికులు దాడి చేశారంటూ ప్రొఫెసర్ ఆరోపణ

### పెళ్లి వేడుకకు వెళ్లివస్తుండగా రోడ్డుపై తనిఖీలు
### ఆ సమయంలో తనపై చేయి చేసుకున్న ఆర్మీ సిబ్బంది
### ఇగ్నో ప్రొఫెసర్ ఆరోపణలపై సైన్యం విచారణ



**శ్రీనగర్, ఏప్రిల్ 20:** జమ్మూకశ్మీర్‌లో వాహనాల తనిఖీ సమయంలో కొందరు సైనికులు తనపై దాడి చేశారని యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు ఆరోపించారు. దీనిపై భారత సైన్యాధికారులు విచారణ చేపట్టారు. రాజౌరీ జిల్లాలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ఇగ్నోలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న లియాఖత్ అలీ మరికొందరితో కలిసి ఒక వివాహ వేడుకకు హాజరై కలకోట్‌కు తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఆర్మీ సిబ్బంది తనపై దాడి చేశారని అలీ ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'నా కుటుంబంలోను ఎంతోమంది సైన్యంలో ఉన్నారు. అందుకు నేను ఎంతో గర్వపడతాను. కానీ, ఈ రోజు జరిగిన ఘటన ఆ గౌరవాన్ని తగ్గించింది. వారు నా గుర్తింపుకార్డును చూపించమన్నారు. అది చూపించేందుకు కారు దిగుతున్న నాపై అనూహ్యంగా దాడి చేశారు. వారి ఆయుధాలతో నా తలపై కొట్టి గాయపరిచారు. దీనికి వాళ్లు నాకు క్షమాపణ కూడా చెప్పలేదు. సైన్యం మన దేశానికి గర్వకారణం. నాకు న్యాయం జరగాలి' అని ప్రొఫెసర్ పేర్కొన్నారు. తన తలకు ఆరుకుట్లు పడినట్లు ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెల్లడించారు. దీనిపై ఆర్మీ అధికారులు స్పందించారు. ఉగ్రవాద కదలికలపై సమాచారం అందడంతో సైనిక సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుందని వెల్లడించారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అయితే, తనిఖీ సమయంలో ఆ వ్యక్తి విధుల్లో ఉన్న సిబ్బంది నుంచి ఆయుధాలు లాక్కునేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సిబ్బందితో గొడవ పడినట్లు వెల్లడిరచారు. దీనిపై పూర్తి విచారణ జరిపి, సిబ్బంది ఎవరైనా దురుసుగా ప్రవర్తించినట్లు– తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటనను పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఖండించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్మీని కోరారు. జమ్మూకశ్మీర్ భాజపా మాజీ అధ్యక్షుడు రవీందర్ రైనా కూడా దీనిపై స్పందించారు. మన దేశంలో చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. దాడి ఎవరు చేసినా వారు తగిన పర్యవసానాలు ఎదుర్కోక తప్పదని ప్రొఫెసర్‌కు హామీ ఇచ్చారు.

### అందుబాటులోకి
## శ్రీవారి సేవా టిక్కెట్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. జులై నెలకు సంబంధించి సుప్రభాతం, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవా టిక్కెట్ల కోటాని విడుదల చేసింది. శనివారం ఈ ఉదయం 10 గంటల నుంచే ఆన్‌లైన్ ద్వారా టికెట్లు– అందుబాటులోకి వచ్చాయి. సేవలో పాల్గొనాలనుకునేవారు ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందొచ్చు. ఇక, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవల జులై నెల కోటాను సోమవారం ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవలు కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. జులై కోటాకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు ఏప్రిల్ 23వ తేదీన ఉదయం 10 గంటలకు విడుదల కానున్నాయి. శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత దర్శనం ఆదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటులోకి రానున్నాయి.

## కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి!



**తిరుమల, ఏప్రిల్ 20 (క్విక్ టుడే న్యూస్):** కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింపజేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచి పెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.

## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

### హర్షం వ్యక్తంచేసిన గ్రామ ప్రజలు పలు తాండ ప్రజలు





**శివ్వంపేట ఏప్రిల్ 19 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిలుట్ల, అలీపూర్, కొత్తపేట, రత్నాపూర్ గ్రామాలకు వెళ్లే రహదారి శివ్వంపేట చెరువు కట్టపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై స్పందించిన శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా సమస్య పరిష్కరించడం కోసం తన సొంత ఖర్చులతో రోడ్డుపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డు మరమ్మతులు చేయడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి పిలుట్ల మాజీ సర్పంచ్ సులోచన నరసింహారెడ్డి శివ్వంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య తాజా మాజీ ఎంపీటీసీ గోవింద్ నాయక్ రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి పెద్ద గొట్టుముక్కుల తాజా మాజీ ఉపసర్పంచ్ నవీన్, మాజీ ఎంపిటిసి కేశ్య,కొత్తపేట్ శేఖర్ గౌడ్ అశోక్ సేటు చిక్కుడు బాలేష్ అల్లిపూర్ రామకృష్ణ, రాజు, శివ్వంపేట వార్డు సభ్యులు ముయ్యడి సింహం వంజరి కొండల్ బసంపల్లి పోచ గౌడ్ పంబాల సంతోష్, కుంట రాజు మరియు సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్ దొడ్ల అశోక్, రమేష్ నాయక్ మోహన్ నాయక్ సురేష్ నాయక్ మరియు యువసేన సభ్యులు తాండవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**శివ్వంపేట, ఏప్రిల్ 19 (క్విక్ టు దే న్యూస్)**



మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని నవాబ్‌పేట్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన ప్రముఖ సంఘసేవకులు, తాజా మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పబ్బ మహేష్ గుప్త గారు, తమ సొంత నిధుల నుంచి ఒక్కో కుటుంబానికి రూ ఐదు వేల చొప్పున మొత్తం ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. సాబేర ఉన్నిసా బేగం అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పబ్బ మహేష్ గుప్త వారి కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందించారు.నరాల సహదేవ్ కుటుంబానికి ఇదే విధంగా ఆర్థిక సాయం చేశారు.మేకల పోచయ్య కుటుంబానికి కూడా నగదు మరియు నిత్యావసర సరుకులు అందించారు.రగోజి ప్రశాంత్ మృతిపై విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి పబ్బ మహేష్ గుప్త అండగా నిలిచారు.రోడ్డుప్రమాదంలో కాలు విరిగిన దుగూరు సత్యనారాయణ కుటుంబానికి కూడా ఆయన తోడుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, నల్ల రవి గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఇంద్రేష్, మున్నూరు మల్లేష్, చీల వెంకటేష్, లంబాడి సరోజ, నరాల లక్ష్మయ్య, గ్రామ నాయకులు నల్ల హరి గౌడ్, రంగ జనార్ధన్ గౌడ్, లో రామారం గోవర్ధన్ రెడ్డి, సురకంటి గణేష్, రామారం మాధవరెడ్డి, సురకంటి మధు రెడ్డి, రంగరాజు గౌడ్, సురకంటి మల్లారెడ్డి, మునీగొండ మోహన్, రంగ మహేష్ గౌడ్, షాపూర్ మహేష్, సురకంటి విజేందర్ రెడ్డి, రాంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఏనుగు నరేందర్ రెడ్డి, ఖలీల్, రంగా వినోద్ గౌడ్, ముజ్జు, లంబడి శ్రీకాంత్, మన్నె రాజు, పబ్బ సాయిరాం, చెంది మల్లేష్, చెంది శ్రీనివాస్, నరాల నాగరాజు, భాస్కర్, శర్వాణి బాలకిషన్, నరాల వెంకటయ్య, ఉప్పరి ఆంజనేయులు, ఉప్పరి రవి, మైపాల్ రెడ్డి, నర్సింగ్, దుగూరు శివులు, దుగూరు రాజు, బండ ఆంజనేయులు, బండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### హేమానగర్‌లో నీటి సమస్యపై

## వాటర్ డీజీఎం ఏఈకి ఫిర్యాదు



**బోడుప్పల్, ఏప్రిల్ 19 (క్విక్ టుడే న్యూస్):**

బోడుప్పల్ నగరపాలక సంస్థ హేమనగర్ కాలనీ లో నీటి సమస్య తో సతమతమవుతున్న స్థానిక ప్రజలు కాలనీ అధ్యక్షులు శివ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీలోని నీటి సమస్యపై వాటర్ డీజీఎం ఏఈ స్థానిక కాలనీవాసులు కలవడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి ఈ కాలనీకి బోడుప్పల్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారినీ మేనేజర్ మమత వచ్చి వివిధ కాలనీలో వాటర్ సమస్య ను స్థానికులను తెలుసుకొని నీటి సరఫరా సమయంలో వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ పర్యటనలో శివ యాదవ్, హరిపాల్ రెడ్డి, మల్లారెడ్డి, రాజేష్ కుమార్ గుప్తా,గాంధీ, ఫణిందర్ స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

# సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి

**నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**

**ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు**

**మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**



**శివ్వంపేట ఏప్రిల్ 20 (క్విక్ టు దే న్యూస్)**

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఆదివారం శివ్వంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. , ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

ఈ సదస్సులలో స్థానిక అధికారులు తాసిల్దార్ కమలాద్రి, పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా , డిప్యూటీ ఎమ్మార్వో షఫీ, తెలంగాణ రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్క మల్ల మైసయ్య యాదవ్, సహాయకులు మిరియాల చంద్రశేఖర, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు కమలాపూర్ సింగ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.







### కూకట్ పల్లి జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజు

# జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం

**తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత**

**అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**

**కూకట్పల్లి ( క్విక్ టుడే న్యూస్)ఏప్రిల్: 20**




నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆదివారం నిర్వహించిన వడ్డేపల్లి రాజు( రాజేశ్వరరావు ) జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయ రాని బంధం ఉంటుందని ... ఈరోజు రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న సన్నిధిలో భక్తుల సందండి

**శివ్వంపేట ఏప్రిల్ 20 (క్విక్ టు దే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవి శ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.



## ఈదురు గాలులతో
# లేచిపోయిన ఇంటి పై కప్పు...

- ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు...
- రోడ్డున పడిన నిరుపేద కుటుంబం...
- పరామర్శించిన గ్రామస్తులు...



**బచ్చన్నపేట, ఏప్రిల్ 20(క్విక్ టు డే న్యూస్)**

భారీగా వీచిన ఈదురు గాలులకు ఓ ఇంటి పై కప్పు లేచిపోయిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... బచ్చన్నపేట మండలంలోని కెసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కందారపు రాజమౌళి- భవాని దంపతులు నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టి అందులోని తన ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఈదురు గాలులు భారీగా రావడంతో పైన ఉన్న రేకులు మొత్తం ఎగిరి కొంత దూరం లో పడ్డాయి. ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఎవరికి ఎలాంటి అపాయం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. . కానీ ఉండటానికి ఇంటి పై కప్పు లేచిపోవడంతో బాధిత కుటుంబ రోడ్డున పడ్డారు. దింతో వారు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని వారికి భరోసానిచ్చారు. ఆర్థిక పరంగా ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఉచిత సన్నబియ్యం పథకం సూపర్ సక్సెస్

### ప్రజల మన్ననలు పొందుతున్న ప్రభుత్వ పథకం గజ్జెల రమేష్

**భీమదేవరపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20(క్విక్ టు దే న్యూస్)**



పేద ప్రజల ఆకలిని తీరుస్తూ, నాణ్యమైన ఆహారాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చేపట్టిన సన్నబియ్యం పథకం అనూహ్య విజయాన్ని సాధించిందని యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రమేష్ గారు పేర్కొన్నారు.మీడియాతో మాట్లాడిన రమేష్ గారు, "ఈ పథకం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనంగా మారింది. ఉచితంగా నాణ్యమైన బియ్యం అందించడం అంటే సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించడమే. ఇది కాంగ్రెస్ పార్టీ ఆలోచనాశైలి, ప్రజల పట్ల ఉన్న బాధ్యతను స్పష్టంగా చూపుతుంది," అన్నారు. ఈ పథకం అమలులో భాగంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సరైన సమయంలో సరఫరా కావడం చాలా సంతోషదాయకమని ఆయన తెలిపారు. ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, ఇటువంటి పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు."ఆహారం ప్రతి మనిషికి హక్కు ఈ హక్కును బలపరిచే పథకమే సన్నబియ్యం," అని గజ్జెల రమేష్ గారు స్పష్టం చేశారు.

## అర్హులైన నీరు పేదలకు
# ఇంటిస్థలాలు పట్టాలు ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కమిటీఆర్డీవో కు వినతి



**మహబూబాబాద్ ఏప్రిల్ 20 (క్విక్ టు దే న్యూస్)**

మహబూబాబాద్ పట్టణంలో కురవి రోడ్డు సమీపంలోని లోని సర్వే నెంబర్ 255/1 సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత 3సం.. రాలనుండి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఇండ్లు లేని నిరు పేదలకు ఇంటి స్థలాలు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆదివారం సిపిఎం పార్టీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్బంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య మాట్లాడుతూ.గత బా రాస ప్రభుత్వం హయాంలో సర్వే నెంబర్ 255/1లో సుమారు వందలది ఎకరాల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమదారులు వెంచర్లు చేసుకొని అమ్ముచుండగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నీరు పేదలకు ఇంటిస్థలాల కోసం గుడిసెలు వేపించి 3సంవత్సరాలనుండి అనేకసార్లు ప్రభుత్వ అధికారులులు గుడిసె వాసులపై దాడిచేసి ప్రజలను నాయకుల పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించింది
ఈ విషయంలో అనేక సార్లు అధికారులను ప్రజా ప్రతినిధులను కలిసి గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని కోరడమైనది కానీ నేటికీ అమలు కాకపోవడం గమనార్హం అని అన్నారు పేదల పక్షాన ఉంటామని ఎన్నికల్లో ప్రజలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రతినిధులు గెలిచాక ప్రభుత్వం వచ్చినాక కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయవల్సిన భాద్యత ఎంతైనా ఉన్నదని గుర్తు చేశారు .ఎప్పటికైనా గత 3సం..నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నీరు పేదలను ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరామ్మా ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు లేని వెడల ప్రజా అగ్రహానికి గురికాక తప్పదాని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ పాల్గున్నారు

## పాఠశాలను సందర్శించిన
# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### మోడల్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అని కితాబ్ ఇచ్చిన జిల్లా కలెక్టర్

**శివ్వంపేట ఏప్రిల్ 20 (క్విక్ టు దే న్యూస్)**

శివ్వంపేట మండల కేంద్రం లో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలను నిధులు నిలిచిపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు ఆపేయడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు,ఉపాధ్యాయుల ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా సహృదయంతో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజకీయాలకు అతీతంగా పాఠశాల మరమ్మతులకు ముందుకు వచ్చి దాదాపుగా 9 లక్షల వరకు తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పాఠశాల మరమ్మత్తుల్లో భాగంగా,పాఠశాలకు డోర్లు,కిటికీలు,ఫ్యాన్లు,గ్రీన్ బోర్డ్స్,నీటి కోసం వాటర్ ట్యాంక్,పాఠశాల ఆవరణంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి మహనీయుల చిత్రపటాలు,పిల్లలకు విద్యాబోధనకు ఉపయోగకరమైన తెలుగు వర్ణమాల,పిల్లల పెయింటింగ్స్, మొదలగు పిల్లలకు సౌకర్యార్థం ఏర్పాటు చేయడం అందరికీ తెలిసిన విషయమే,ఈరోజు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శివ్వంపేట పర్యటనలో భాగంగా ప్రాథమిక పాఠశాల ను సందర్శించి మోడల్ స్కూల్ కు దీటుగా తీర్చిదిద్దిన నవీన్ గుప్త ను శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి,డిప్యూటీ కలెక్టర్ నగేష్,ఆర్డీవో, ఎమ్మార్వో కమలాద్రి,డిప్యూటీ ఎమ్మార్వో షఫీవుద్దీన్,ఎంపీడీవో నాగేశ్వరరావు,పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,వ్యవసాయ అధికారులు లావణ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



కరుణాకర్ రెడ్డి,లక్ష్మీ కాంతారావు,మాధవ రెడ్డి,సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,మాజీ కో ఆప్షన్ మెంబర్ దావూద్,వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్,ప్రభులింగం గౌడ్,అరుణ్ కుమార్, కములయ్య గారి వెంకటేష్,ఈసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సద్దాం,కమ్మరి ఆచారి,ఆంజనేయులు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఆరిన ధాన్యానికి వెంటనే తూకాలు పూర్తి చేయాలి...

**తొర్రూర్, ఏప్రిల్ 20(క్విక్ టు దే న్యూస్)**

తొర్రూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యాన్ని వెంటనే తూకాలు ప్రారంభించాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. డివిజన్ కేంద్రంలోని తొర్రూరులోని వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యాన్ని గత 15 రోజులుగా ఆరబెట్టుకున్న రైతులు తూకాలు జరగటం లేదని ఆవేదనతో ఉన్నారని అన్నారు. అకాల వర్షాలతో ఆరిన వరి ధాన్యం ఎప్పుడు తడుస్తుందోనని ఆవేదనతో ఉన్న రైతాంగపు ధాన్యం యుద్ధ ప్రాతిపదికగా తూకాలు చేయాలని ఆయన కోరారు. ఒకవైపు ప్రకృతి విలయతాండవ చేస్తూ భారీ వర్షాలు వడగలువులతో వరి మొక్కజొన్న మిర్చి పత్తి మామిడి కూరగాయల తోటలను అపార నష్టం కలిగిస్తుందని అన్నారు. అలా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రవి డిమాండ్ చేశారు. వ్యవసాయ . ప్రస్తుతం జిల్లాలో 173 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం చెబుతుందని ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాలలో తూకాలు



ఎందుకు చేయటం లేదని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులకు నీడ,మంచినీరు,కరెంటు సౌకర్యం బార్దాన్ అందుబాటులో ఉంచాలని అన్నారు.తొర్రూరు వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అక్కడ ఆరబోసిన ధాన్యాన్ని వెంటనే తూకాలు జరిపి ఆ రైతుల ఆవేదనను తగ్గించాలని రవి డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ తొర్రూరు వ్యవసాయ మార్కెట్ లో పంటల కొలుగోళ్ళు జరుపటానికి పాలకమండలి,అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు చిర్ర సూరి,టి యు సి ఐ జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య రామూర్తి,శాంత విజయ,మనజుల సరోజ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి ఎస్ ఓ లో జాతీయస్థాయి పరీక్షల్లో
# విజయదుందు మోగించిన శ్రీ నలంద హై స్కూల్ ప్రైమరీ విద్యార్థులు

**తొర్రూరు ప్రతినిధి, (క్విక్ టు దే న్యూస్)**

తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభతో ఎన్నో బహుమతులను గెలుచుకోవడం జరిగింది. జాతీయస్థాయిలో రెండవ బహుమతిని మూడవ తరగతి నుండి హర్షిత్ రెడ్డి వెన్నం స్మార్ట్ వాచ్ ని, నాలుగవ బహుమతిని నాలుగో తరగతి నుండి జంపాల అభినవ్ బ్యాగ్ ను, 5వ బహుమతిని ఐదవ తరగతి నుండి బొమ్మెర జస్వంత్ లంచ్ బాక్స్ ను బహుమతిగా సాధించారు. దీనితోపాటుగా 8 మంది విద్యార్థులకు స్పెషల్ బహుమతులు కిడ్డీ బ్యాంక్-గోల్డ్ మెడల్స్, 42 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఎల్సిడి డ్రాయింగ్ పెన్ కేస్, లంచ్ బ్యాగులు, గోల్డ్ మెడల్స్ కి మరియు మెరిట్ సర్టిఫికెట్లను పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను




సాధించి ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించి వారి భవిష్యత్తుకు పునాది ఈ ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలు అని వాటికోసం కృషిచేసి ఫలితాలు సాధించిన విద్యార్థులం దరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్ అశ్విని మాటాడుతూ విద్యార్థులందరూ బహుమతులను గెలుచుకోవడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజ్, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ దీకొండ యాకన్న, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇన్చార్జిలు బి శ్రీపాల్ మరియు కే సంహితరాణి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరి యు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న

### ఉపాధ్యాయులు-సాధినేని రఘుపతి రావు సన్మానం



రామగుండం ఏప్రిల్ 20క్విక్ టు డే న్యూస్)

అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠ శాలలో విదులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు సాధినేని మంజుల- రఘుపతి రావు పదవీ విరమణ పొందటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పకుండా ఉంటుందని కానీ పిల్లల మధ్యలో నుండి విరమణ పొందటం చాలా బాధకారంగా ఉందని వారు తెలుపటం జరిగింది. అనంతరం పాఠ శాలలో విదులు నిర్వహిస్తున్న తోటి ఉపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతు గత 23 సంవత్సరాలుగా విద్యా సేవలో నిస్వార్థంగా,వృత్తి నిబద్ధతతో ,సామాజిక బాద్యతగా బావిస్తూ బోధనలో నూతన మేలుకువలతో ఎందరో విద్యార్థులను ఉన్నతంగా ఎదిగేల చేసిన స్నేహశీలి, ఆపదలో అదుకునే ఆత్మీయుడు ,ఉత్తమ ఉపాధ్యాయులు గా సేవలందించటం జరిగిందని,మరెందరో పెద విద్యార్థులకు సహాయ ,సహకారాలు అందించటం జరిగిందని రాబోయే కాలంలో మరెన్నో సేవకార్యక్రమలు చేయాలని వారి కుటుంబా సబ్యులతో కలిసి చల్లగా ఉండాలని వారు తెలుపటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాండారి ప్రవీణ్ కుమార్ ,మండల విద్యా అధికారి ఏకాంబర్,ఓదెలు వివిద ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,పదవీ విరమణఉపాధ్యాయులు,వారి కుటుంబా సబ్యులు, విద్యార్థులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో

# 'పోషణ్ పక్వాడ్' కార్యక్రమం



రామగుండం ఏప్రిల్ 20క్విక్ టు డే న్యూస్)

రామగుండం ప్రాజెక్ట్ జనగాను సెక్టార్ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ జనగామ - 2, జనగాను-3, తారకరామనగర్ - 2 ఐ బి కాలనీ కేంద్రాలలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సి సి ఈ లో భాగంగా పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి అసైన్మెంట్ కార్డులను ఇవ్వడం జరిగింది. సెక్టార్ సూపర్వైజర్ సరస్వతి పాల్గొని గర్భిణీలకు, పిల్లలకు సూచనలు, సలహాలు ఇచ్చారు అంకవాడి టీచర్స్ బి రాజ్యలక్ష్మి, కె అరుణ, బి మంజుల, బి సరోజ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## వెంనూర్ గ్రామంలో ఉపాధి హామీ



## కూలీలతో సమావేశమైన మనాలి ఠాకూర్

రామగుండం ఏప్రిల్ 20క్విక్ టు డే న్యూస్)

వెంనూర్ గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ప్రజాహిత పరాయణురాలు మనాలి ఠాగూర్ నేడు వెంనూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్థులతో మమేకమై, ప్రత్యేకంగా ఉపాధి హామీ కూలీలను కలిసి వారి జీవన స్థితిగతులు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి మనాలి ఠాగూర్ ఓపికగా విన్నారు. కూలీలు ప్రధానంగా పనుల కొరత, వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం, మౌలిక సదుపాయాల లోపం వంటి అంశాలను వివరించారు. ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను ఆత్మీయంగా తెలుసుకుంటూ, త్వరితగతిన పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల కష్టాలను నేను హృదయపూర్వకంగా అర్థం చేసుకున్నాను. వారి శ్రమను గౌరవించడం ప్రభుత్వ ధర్మం. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వారితో చర్చించి, సంబంధిత అధికారులతో తక్షణమే చర్చలు జరిపి మీకు న్యాయం జరిగేలా చూస్తాం,"అని స్పష్టం చేశారు.అంతేకాదు, గ్రామ అభివృద్ధి కోసం మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలు, విద్యాభివృద్ధి వంటి అంశాలపై కూడా

## సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

# పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువుల సందేశం

### 47 సంవత్సరాల తర్వాత ఘనంగా మానుకోట పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



మహబూబాబాద్ ఏప్రిల్ 19(క్విక్ టు డే న్యూస్)

సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని మానుకోట ప్రభుత్వ హై స్కూల్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ నరహరి పూర్వ విద్యార్థులకు ఉద్బోధించారు. శనివారం స్థానిక వర్తక సంఘం భవనంలో 1980 83 సంవత్సరం ప్రభుత్వ బాలుర హై స్కూల్, ఇంటర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానం చేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అవగాహనను కూడా పెంపొందించడం కోసం ఆనాటి టీచర్లు ప్రయత్నం చేశారని అన్నారు. మారుతున్న ఈ పరిస్థితుల్లో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఆనాడు మీకు మేము పాఠాలు చెప్పాము కానీ ఈరోజు మీరే అందరికీ విషయాలు అందించేవారుగా అన్ని రంగాల్లో పెద్ద స్థాయిలో ఎదిగారని వారిని అభినందించారు. తాము పాఠాలు బోధించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగితే ఉపాధ్యాయులకు ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు, మీరు రాబోయే తరాలకు విద్యను అందించడం కోసం పేద, మధ్యతరగతి విద్యార్థులకు సహాయం చేసి వారిని కూడా ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి సహాయం అందజేయాలని కోరారు. విద్య ద్వారానే అభివృద్ధి ఉంటదని విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేకమైన కృషిని పెంచాలని సూచించారు.ఇలాంటి సమ్మేళనాల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యత భావం పెంపొందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సుంకరి శంకరయ్య, మల్లికార్జున్, చిరంజీవి, గఫార్, నరసింహారావు, రంగారెడ్డి, భాస్కరాచారి, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పోలీస్ డిపార్ట్మెంట్, టీచర్స్ ఉద్యోగస్తులు రాజకీయ ప్రముఖులు సుంకరి శ్రీనివాస్, శ్రీ రామోజు రమేష, గుడి బోయిన గోపీనాథ్ , డోలి సత్యనారాయణ,ఆకుల రాజు,గిరిజ, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పిడుగు నాగరాజు, సుంకరి సుధాకర్, సమ్మెట సత్యనారాయణ, కేదాసు వాసుదేవ్ , నాగేశ్వరరావు వెంకట్రాజం, గడ్డం జగన్మోహన్, భువనగిరి మాధవరావు తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా శరీర దానం ప్రాధాన్యత గురించి శరీర దాన అసోసియేషన్ బాధ్యులు పరకాల రవీందర్, ప్రగళ్లపాటి రాజకుమార్ వెల్లడించడంతో ఈ సమ్మేళనం లో పాల్గొన్న పిడుగు నాగరాజు, బిక్షపతి తో పాటు మరికొందరు తమ మరణానంతరం తమ శరీరాలను దానం చేస్తావని అంగీకరిస్తూ పత్రాలపై సంతకాలు చేశారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తెలంగాణ డయాగ్నిక్ సెంటర్

# సందర్శించి రిజిస్టర్స్ రికార్డ్స్ ఆకస్మికంగా తనిఖీ

### డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల.



మహబూబాబాద్ ఏప్రిల్ 20 క్విక్ టు డే న్యూస్)

మహబూబాబాద్ పట్టణంలో

డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల రావు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్స్ రికార్డ్స్ ను పరిశీలించినారు అలాగే ఇరవై ఒక్క పి.హెచ్.సి ల నుండి శాంపిల్స్ వస్తున్నాయా అలాగే రెండు సిఎస్సి లు ఒక బస్తీ దావఖాన ఒక పి హెచ్ సి అలాగే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి ఎన్ని శాంపిల్స్ వస్తున్నాయి అని అడిగి తెలుసుకుని సుమారుగా రోజుకు 800 మరియు 1000 వరకు టెస్టులు చేస్తున్నామని ల్యాబ్ టెక్నీషియన్స్ తెలిపారు.అలాగే రిపోర్ట్స్ అందరికీ పంపిస్తున్నారా లేదా అని అడిగారు అలా గే రిఏజెంట్స్ అన్ని సమయానికి వస్తున్నాయా పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపినారు డాక్టర్ జ్యోతి రెడ్డిని స్లైడ్స్ టెస్ట్ లు నిర్వహిస్తున్నారా రిపోర్ట్స్ ప్రజలకు సమయానికి అందిస్తున్నారా అందేలా చూడాలని కోరినారు. ఉద్యోగులు సమయానికి రావాలని సమయపాలన పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అలాగే టీ హబ్బు రాష్ట్రంలో మొదటి వరుసలో ఉంచాలని కోరినారు. అలాగే ల్యాబ్ మేనేజర్ అనురాధను రికార్డ్స్ రిజిస్టర్స్ స్టాక్ పొజిషన్ ఎప్పటికప్పటికీ తెలియజేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి రెడ్డి సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ ల్యాబ్ మేనేజర్ అనురాధ డీఈవోలు ప్రసాద్ భవాని ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో రైతు భూములకు పూర్తి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.



హుజురాబాద్ ఏప్రిల్ 20,క్విక్ టు డే న్యూస్)

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం-2025 పై ఆదివారం రోజు హుజురాబాద్ లోని సిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని,తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ.. అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికిసంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరంపరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతి లో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులుపెండింగ్ లో ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలువిభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ.. భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పెళ్లి ఎప్పుడో చెప్పలేను

నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయట పెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండిరచారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను.



## అనుష్క, ప్రభాస్‌ల జంట ఫోటోలు

### ఏఐతో రూపొందించినట్లు ప్రచారం

ప్రభాస్– అనుష్క ఈ జంట పలు సినిమాలలో నటించి బెస్ట్ పెయిర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. వారు సినిమాలలోనే కాదు నిజ జీవితంలోను జట్టు కడితే చూడాలని ఎంతో మంది ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కొన్నాళ్లుగా వారిద్దరి రిలేషన్ గురించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వారిద్దరు ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారని ప్రచారం జరిగింది. అంతేకాదు ఇటీవలే ఏఐతో వీరిద్దరి పెళ్లి ఫొటోలను క్రియేట్ చేయడంతోపాటు– వారికి పిల్లలు కూడా ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభాస్ అనుష్కలకి సంబంధించి నెట్టింట ఏదో ఒక ప్రచారం నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా ప్రభాస్, అనుష్క క్లోజ్ ఫొటోలని తెగ వైరల్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ , అనుష్క హగ్ చేసుకున్నట్టుగా ఉంది. ఏఐ సాయంతో ఈ ఫొటోలని రూపొందించినట్టు చెబుతున్నారు. ఇది చూసిన నెటిజన్స్.. ఎందుకు రా ఇలా తయారయ్యారు. ఫేక్ ఫొటోలని క్రియేట్ చేసినందుకు అభిమానులు మండిపడుతున్నారు. ఏది ఏమైన ఈ పిక్స్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇప్పటికే ఎన్నోసార్లు డార్లింగ్ పెళ్లి గురించిన చర్చ సోషల్ మీడియాలో వైరలయ్యింది. గత పదేళ్లుగా ప్రభాస్ పెళ్లి గురించి ఏదోక వార్త వస్తూనే ఉంది. ప్రభాస్, అనుష్క జోడి తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ హిట్. వీరిద్దరు కలిసి మిర్చి, బాహుబలి చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. త్వరలో ప్రభాస్ స్పిరిట్ అనే చిత్రం చేయనున్నాడు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఇందులో కూడా అనుష్కని హీరోయిన్‌గా తీసుకున్నట్టు టాక్ నడుస్తుంది. ఇటీవల అనుష్క సోలో హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు ప్రభాస్‌తో జత కట్టేందుకు సిద్ధమైనట్టు– తెలుస్తుంది.



## మద్యం మత్తులో కారు డ్రైవ్

### బాబీ సింహా డ్రైవర్ అరెస్ట్

జాతీయ అవార్డు గ్రహీత, తమిళ నటుడు బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. బాబీ సింహా డ్రైవర్ మద్యం సేవించి అతి వేగంతో కారు నడపడంతో నియంత్రణ తప్పి వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలు కాగా.. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. మద్యం సేవించి కారు నడపడంతో పాటు– అతివేగంగా డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైనందుకు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ప్రమాదం ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా జరిగింది. ఈ సమయంలో బాబీ సింహా కారులో లేరు. చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డ్రైవర్ పుష్పరాజ్ మద్యం మత్తులో ఉండి.. అతివేగం కారణంగా కారు నియంత్రణ కోల్పోయి మూడు మోటార్‌సైకిళ్లు, రెండు ఆటోరిక్షాలు, ఒక కారును ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో మోటార్ సైకిళ్లపై ఉన్న నలుగురు గాయపడ్డారని.. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడిరచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## శ్రీవారిని దర్శించుకున్న సమంత

### శుభం చిత్రబృందంతో కలిసి రాక

స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు– చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు– చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.

## అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం

సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా –ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఎవరి మనోభావాలూ కించపరిచే ఉద్దేశం మాకు లేదని వివరణ ఇచ్చింది.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com